## రంగుల సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**




రంగుల ఆర్ట్ గ్యాలరీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రంగుల సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగ సత్యలత ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఉపయోగపడే చిత్రకళలు, సంగీతం, డాన్స్, హ్యాండ్ రైటింగ్ స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని నిర్వాహకురాలు రంగుల సంధ్య తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు వారి వారి పిల్లలను సమ్మర్ క్యాంపులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ రంగుల ఆర్ట్ గ్యాలరీ వారి సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు అన్ని విధాల ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గతంలో తమ ఇద్దరు పిల్లలు కూడా రంగులు ఆర్ట్ గ్యాలరీలో డ్రాయింగ్ నేర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థులకు ఈ కలలు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగుల ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకురాలు రంగుల సంధ్య, చిత్రకారిణి వేల్పూరి రాధా,సంధ్యారాణి పాల్గొన్నారు.

## మరోమారు రాష్ట్ర స్థాయిలో రాణించిన శ్రీ సరస్వతి విద్యాసంస్థలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**




విద్య వ్యవస్థలో సంచలన విజయాలకు నిలయంగా ఉంటున్న శ్రీ సరస్వతి విద్య సంస్థలు మరో మారు రాష్ట్ర స్థాయిలో రాణించారు. నేడు వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో శ్రీ సరస్వతి విద్య సంస్థల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి మరో మారు తమ సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు 9మందికి పైగా 466 మార్కులు సాధించగా జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగం నందు440 మార్కులకు గాను 435 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు 1000 కి 991 మార్కులు సాధించగా సీనియర్ ఇంటర్ బైపిసి విభాగం నందు 1000కి 991 మార్కులతో విద్యార్థులు విజయదంక మ్రోగించారు. ఈ సందర్భంగా ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గలా కళాశాల ఆవరణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సరస్వతి విద్య సంస్థల చైర్మన్ రమణరెడ్డి, డైరెక్టర్లు గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంచలన విజయాలకు సరస్వతి విద్య సంస్థలు ఒక బ్రాండ్ అని అన్నారు. ఒక క్రమపద్ధతిలో అకడమిక్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం వలనే తాము రాష్ట్ర స్థాయిలో ఇంతటి మెరుగైన ఫలితాలు సాధించామని తెలిపారు. ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వలన మంచి మార్కులు పొందమని ఆనంద వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కళాశాల సి ఈవో సురేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గోరంట్ల మల్టీప్లెక్స్ థియేటంలో చిత్రయూనిట్ సందడి

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాయపాటి తేజ, తన్మయి నటీనటులుగా రాజ్ దర్శకత్వంలో త్వరలో తెరకెక్కనున్న 23 సినిమా చిత్ర బృందం ఒంగోలు గోరంట్ల మల్టీ ఫ్లెక్స్ థియేటర్ నందు సందడి చేశారు. థియేటర్ కి విచ్చేసిన చిత్ర బృందానికి థియేటర్ యాజమాన్యం స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో చిత్రం డైరెక్టర్ రాజ్ మాట్లాడుతూ గతంలో బలగం, మల్లేశం వంటి చిత్రాలు తీసిన అనుభవంతో 23 మూవీ తీయడం జరిగినదని తెలిపారు. గుంటూరు పల్నాడు ప్రాంతంలో ఈ చిత్రాన్ని చిత్రీకరించమని అన్నారు, పూర్తిగా ప్రేమకథ చిత్రంగా ఉంటుందని తెలియజేశారు. చిత్ర హీరో రాయపాటి తేజ మాట్లాడుతూ 5ఏళ్లుగా ఈ చిత్రం కోసం ఎదురు చూశామని తెలియజేశారు. 1990లో జరిగిన కథ చిత్రంగా ఈ సినిమాను చిత్రీకరించమని వెల్లడించారు. నటి తన్మయి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్న తనకి ఇది మొదటి చిత్రం అని తెలిపారు. చిన్నప్పటి నుంచి సినిమాలో నటించడం తనను ఎంతో ఇష్టమని ఆనంద వ్యక్తం చేశారు. చిత్రం ద్వారా హీరోగా పరిచయం అవుతున్న రాయపాటి తేజను ఒంగోలు నగరానికి చెందిన పలువురు ప్రత్యేకంగా అభినందించారు. రాయపాటి తేజ సినీరంగంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఎస్ఎన్ విజయకేతనం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**





ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాల్లో ఒంగోలు మంమూరురోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో తమ హవా కొనసాగించినట్లు ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్లటూరి శివానందరెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో శివానందరెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎన్ సావిని, పి జోషితలు 470 మార్కులు గాను 465 సాధించి తమ సత్తా చాటారన్నారు. 464 మార్కులు నలుగురు విద్యార్థులు, 463 మార్కులను ఇద్దరు విద్యార్థులు, 462 మార్కులను ఇద్దరు విద్యార్థులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల అకాడమిక్ డీన్ యం. జానర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 460కి పైగా మార్కులను 12 మంది విద్యార్థులు, 455కు పైగా మార్కులను 19 మందివిద్యార్థులు,400 పైగా మార్కులను 75 మంది విద్యార్థులు సాధించారన్నారు. 175 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు 400 పైగా మార్కులను సాధించడం తమ విద్యా ప్రమాణాలను తెలియజేస్తుందన్నారు. 90 శాతానికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ ఎస్ఎస్ఎన్ అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వై శివానందరెడ్డి, డీన్ యం జానార్ధన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ విజయదుంధిబి

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**




ఇంటర్ ఫలితాల్లో ఈ ఏడాది విజయ దుంధిబి మ్రోగించిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. జూనియర్ ఇంటర్ యంపిసి విభాగంలో 470గాను సేనిగా ఇందు465, మల్లెపూల శరణ్య 459, షేక్ కాసీర్‌వలి 453, చిత్తలూరి తరుణ్ 451 స్టేట్ ర్యాంకులు సాధించారు. బైపిసి విభాగంలో 440 గాను వెరిచర్ల నిహారిక 433, షేక్ జబీరియా 418 సాధించారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ యంపిసి విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను ఆర్ నాగ గోధాలక్ష్మీదేవి 989, మద్దిపాటి మేఘన 987, పి మంజు అజితశ్రీ 987, కనుమూరి ప్రవిల్లిక 985, ఎస్ హేమలత 984 స్టేట్ ర్యాంకులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను శంకరమంచి నాగవైష్టవి 984, పర్రే సుస్మిత రాణి స్టేట్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ యంపిసి విభాగంలో 450కిపైగా 38 మంది విద్యార్థులు, సీనియర్ ఇంటర్‌లో 950పైగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ టి మురళీకృష్ణ, డీన్ సురేష్, ఇతర అధ్యాకులు అభినందించారు.

## సోషల్ ఆడిట్లో 3 లక్షల 92 వేలు రికవరీకి పీడీ ఆదేశాలు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన 2023-24 సంవత్సరపు సోషల్ ఆడిట్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ జి.జోసఫ్ కుమార్ 3 లక్షల 92 వేల 410 రూపాయలు ఉపాధి హామీ సిబ్బంది నుండి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ప్రధానంగా సంతనూతలపాడు గ్రామ పంచా యతీ పరిధిలో రహదారికి సంబంధించి జరిగిన అవకతవకలలో 3,53,403 రూపాయలు రిక వరీకి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఉపాధి హామీ పథకం కింద రహదారి నిర్మించకుండా నిధులను ఉపాధి కూలీల అకౌంట్లో ఎన్ఆర్ఈజీఎస్ శాఖ చెల్లించింది. మొక్కలకు సంబంధించి సర్వశిక్ష అభి యాన్ వారు రికార్డులు దాఖలు చేయనందువల్ల వారికి సోకాజ్ నోటీసు జారీ చేశారు. సంతనూ తలపాడు మండలంలో 2023-24 పనులకు 732 పనులకు గాను ఏడు కోట్ల 30 లక్షల రూపా యలను ఉపాధి హామీ పథకం కింద నిధులు చెల్లించారు. గ్రామ పంచాయతీ వారీగా ఈ సోషల్ ఆడిట్లో ఎస్ఆర్పీలు, డీఆర్పీలు వివరించారు. మండలంలో చేసిన పనులకు సంబంధించి వీరు మార్చి 13 నుంచి 28వ తేదీ వరకు గ్రామాల్లో చేసిన పనులను పరిశీలించి గ్రామసభలు నిర్వహిం చారు. తదుపరి ఈనెల 12న సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల స్థాయిలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఎస్ఆర్పీ మూర్తి, ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మండల ఏపీవో వాసంతి, పంచాయతీ రాజ్ ఏఈ వీరాంజనేయులు, విజిలెన్స్ సీఓ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. నగరంలోని 36వ డివిజన్ నందు కృతి ప్రకృతి ప్యూర్ మిల్లెట్స్ పుడ్స్ షాపు ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని లింగారెడ్డిపల్లి ఫంక్షన్ హాల్ నందు దుగ్గెంపూడి శ్రీనివాసులురెడ్డి కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని స్వాతి ఫంక్షన్ హాల్ నందు నవ్వుల రాఘవరావు మనుమరాలు ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం విజయవాడ ఏ కన్వెక్షన్ నందు దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుని నిశ్చితార్థం వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 61రోజులు.. తెడ్డు కదలదు.. పడవ సాగదు..!

*- 15 నుంచి వేట నిషేధం*

*- మత్స్యసంపద వృత్తికి ఈ రెండు నెలలే కీలకం*

**ఒంగోలు, ప్రభాతవార్త**

కడలిని నమ్ముకుని జీవించే గంగ పుత్రులకు చేపల వేట ప్రధాన వృత్తి. ఏటా మాదిరిగానే ఈ సారి రెండు నెలల పాటు నిషేధం కొనసాగుతుంది. ఈ సమయంలో చేపలు గుడ్డు పెట్టే అవకాశం ఉండటంతో ప్రభుత్వం వేట నిలిపివేసింది. ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులను ఆదుకునేందుకు వేట విరామ సమయంలో వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల ఓడరేవు, వేటపాలెం, చిన్నగంజాం, కొత్తపట్నం, టంగుటూరు, ఒంగోలు, సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు మండలాల పొడవున సముద్ర తీరం విస్తరించి ఉంది. తీర గ్రామాల్లోని మత్స్యకారుల చేపల వేటతో జీవనం సాగిస్తున్నారు. మత్స్య సంపద వృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వరకు సముద్రంలో వేట నిషేధిస్తుంది. ఆ సమయంలోనే చేపలు ఎక్కువగా గుడ్లు పెడుతుండటమే దీనికి ప్రధాన కారణం. ఇవి పెరిగి పెద్దవి కావడానికి కనీసం రెండు నెలలు సమయం పడుతుంది. ఈ కాలంలో వేట సాగిస్తే గుడ్లు వలలకు చిక్కుకుని సంపద తగ్గే ప్రమాదం ఉంది. చేపల సంపద వృద్ధిలో భాగంగా గత ఏడాది విధించిన వేట నిషేధానికి గత ప్రభుత్వం మొండిచెయ్యి చూపించింది. ఆ సమయంలో అర్హులైన వారికి రూ.10వేలు భృతి ఇవ్వాలి. కాని గత ప్రభుత్వం అనుసరించిన వడపోత వల్ల చాలా మంది లబ్దిదారులు వృత్తికి దూరమయ్యారు. ఏటా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో తుఫానులు సంభవిస్తుంటాయి. కాబట్టి వేటకు వెళ్ళరు. ఆ కాలానికి ఎలాంటి పరిహారం అందడం లేదు. కూటమి ప్రభుత్వం



తమను ఆదుకోవాలనిమత్స్యకారులు కోరుతున్నారు. సముద్ర జలాల్లో మత్స్య సంపద అడుగంటుతున్న విషయమై మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన కొన్ని దశాబ్దాలుగా పెరుగుతున్న పారిశ్రామికీకరణ సముద్ర జలాల్లో జీవరాశులకు ప్రాణసంకటంగా మారుతుంది. ముఖ్యంగా తీరాన్ని ఆనుకుని నిర్మించిన పరిశ్రమల నుంచి వచ్చే విష వ్యర్థాలు నేరుగా సముద్రం పాలు అవుతున్నాయి. పలు నిబంధనలు ఉన్నప్పటికి ఆచరించే వారి సంఖ్య అడుగంటుతుంది. దీంతో కాలుష్యం వేగంగా పెరుగుతుంది. మత్స్యసంపద పునరుత్పత్తికి ఇవి కూడా ఆటంకంగా మారుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో వేట నిషేధానికి ఉత్తర్వులు వచ్చాయి. తీరంలో ఏ ప్రిల్ నుంచి వేట నిషేధం కొనసాగుతుందని ప్రస్తుతం మత్స్యకార సాయంపై ఎలాంటి ఆదేశాలు రాలేదని భృతి అందిస్తామని గతంలో సీఎం తెలిపారని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. నిధులు మంజూరు అయిన వెంటనే లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తాం. ఎవరైనా వేట సాగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

### విరామానికి ముందే భృతి ఇవ్వండి

### : మత్స్యకార సంఘ నాయకుల డిమాండ్

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ముందుగానే భృతి ఇవ్వాలి. గత ఏడాది మత్స్యకార భృతి అందక చాలా ఇబ్బందులు పడ్డాం. విరామం పేరుతో ఏటా రెండు నెలల పాటునిషేధం ప్రకటించడంతో తాము గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నామని అర్హులైన వారందరికి రెండు నెలలకు సంబందించి నగదు రూ.40వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం మహా పూర్ణాహుతి.. కుంభాభిషేకం









**చీమకుర్తి, ప్రభాతవార్త**

**- మహా పూర్ణాహుతి, కుంభాభిషేకంలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు**
**- కుటుంబ సభ్యులువార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్**
**- నయన మనోహరంగా నగరోత్సవం పాల్గొన్న భక్త జన సందోహం**

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు వారి కుటుంబ సభ్యులు అధ్వర్యంలో 19వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. శనివారం ఆలయం వెంచేసి వున్న సర్వ దేవతలకు విశేష అభిషేకాలు విశేష పూజలు ఆగమ విశారాధ కృష్ణ శర్మ బృందంచే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులను, శిద్దా పాండురంగారావు దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. 19వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విలువై న కానుకలు అందచేసిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు. ఈ సందర్భంగా సువర్ణ హృదయ లక్ష్మీ శ్రీదేవి, హృదయ భూదేవి బంగారు ఆభరణం. రజిత సువర్ణ డాలర్ తో కూడిన యజ్ఞోపవేతం కానుకను శిద్దా రాఘవ రావు దంపతులు స్వామి వారికి అందచేశారు. గత రెండు రోజులుగా జరుగుతున్న నిత్య హోమాలు, మూల మంత్ర హోమం,కళాన్యాస హోమాలతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది వేద పండితులు కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో మూల విరాట్టులకు ఆలయ ధర్మ కర్తలచే కలశ ప్రదక్షిణ వేద పండితుల మంత్రత్సా రణ, మంగళ వాయిద్యా నడుమ మహా పూర్ణాహుతి కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదుపరి శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవంలో భాగంగా కీలక ఘట్టంగా భావించే మహా సంప్రోక్షణ కార్యక్రమం ఆస్థాన వేద పండితులచే మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ హరి హర క్షేత్రం వార్షికోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులుతో కలసి పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్‌కు స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా కుటుంబసభ్యులకు ఆశీర్వదాలతో పాటుగా అమ్మవారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. కన్నుల పండువలా నగరోత్సవం శనివారం సాయంత్రం జరిగిన శ్రీ హరిహర క్షేత్ర సర్వ దేవతల నగరోత్సవం నయనా నందకరంగా సాగింది. శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో జరిగిన నగరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు, దర్శి, ఒంగోలు, కందుకూరు, మార్కాపురంకు చెందిన ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు

## వైభవంగా ప్రారంభమైన శ్రీరంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు







**రాచర్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

**- బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులు**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు శనివారం ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ఈఓ మల్లవరపు నాగయ్య ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతుల చేత ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు ఆలయంలో బండారు రంగయ్య యాదవ్ మెమోరియల్ వారు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని వారు మెమోరియల్ ప్రతినిధులు డాక్టర్ బివి రంగరావు, డాక్టర్ మేడిశెట్టి సావిత్రి, డాక్టర్ విరంచి, డాక్టర్ గ్రీష్మ పావనిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మూడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లతోపాటు వసతులు కూడా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నేడు జరిగే కళ్యాణ కార్యక్రమంలో కూడా ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా అదేవిధంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కళ్యాణ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రథోత్సవం రేపు జరుగబోయే తెప్పోత్సవం, గరుడోత్సవం కార్యక్రమాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ప్రాంగాణంలో భక్తులకు, ప్రజలకు గట్టి భద్రత కల్పించాలని ఆయన పోలీసులకు సూచించారు. అంతిమంగా బ్రహ్మోత్సవాల విజయవంతా నికి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, భక్తులు, ప్రజలు కూడా అధికారులు అందరికీ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరాజు, గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె రామకోటయ్య, రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, బేస్తవారిపేట ఎస్సై పి రవీంద్రారెడ్డి, రాచర్ల ఏఎస్సై వై ఆదిశేషయ్య, పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు కటికె యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, నంది పైపుల శ్రీనివాసులు, జెట్టి వెంకటేశ్వర్లు, కన్నసాని గోపాల్ రావు, బొల్లవరం ఆదినారాయణ, సిద్దం పెద్ద నరసింహులు, రవి రాజేశ్వరరావు, బిజెపి నేత పిడతల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈర్ల గంగమ్మ ఆలయంలో మంత్రి గొట్టిపాటి ప్రత్యేక పూజలు

**బల్లికురవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మండలంలోని భక్తుల పాలిట కొంగు బంగారమై పాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ తల్లి వార్షిక తిరుణాల మహోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు తెలుగు యువత అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారి చల్లగుండ శ్రీనివాసరావు, ఇంకొల్లు మధు బాబులు మంత్రి రవికుమార్ తరుపున ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం పాడి పంటలు, సిరి సంపదలతో తులతూగాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి రవికుమార్ వివరించారు. ఆయన వెంట క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మల్లీనీడి గోవిందరావు, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామ స్వామి, కోయి పేరయ్య, గొట్టిపాటి లక్ష్మయ్య, సుబ్బారావు, వెంకట రామయ్య, యాగంటి సింగరయ్య, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## ఉన్నత విద్య మండలి చైర్మన్‌కు శుభాకాంక్షలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి చైర్మన్‌గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కొత్త మధుమూర్తిని ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డా. డి. వెంకటేశ్వరరెడ్డి శనివారం అమరావతిలో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. వారి నాయకత్వంలో రాష్ట్రంలోని ఉన్నతవిద్య పురోగమించా లని ఆకాంక్షించారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి నాయకత్వంలో చరవేగంగా అభివృద్ధి చెందుతుందని చైర్మన్‌కు తెలియచేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వెంకటేశ్వరరెడ్డి కోరగా అందుకు మధుమూర్తి అంగీకారం తెలిపారు. అలాగే తను రచించిన దేశభక్త కొండా వెంకటప్పయ్య, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుస్తకాలను వెంకటేశ్వర రెడ్డి చైర్మన్ మధుమూర్తికి అందించారు.

## గురుకుల విద్యార్థులకు మంత్రి డోలా అభినందనలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఇంటర్ ఫలితాల్లో 94.7 శాతం ఉత్తీర్ణత సాధించిన గురుకుల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. ఈ ఉత్తీర్ణత సాధనలో భాగస్వాములైన గురుకుల సంస్థ ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. గతం కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఇలాంటి విజయాలను కొనసాగిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు.

## నరసింహారావు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**రాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



మండలంలోని గౌతవరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు బాకీ నరసింహారావు మృతదేహానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఘన నివాళులర్పించారు. నరసింహారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శనివారం గౌతవరం గ్రామానికి చేరుకొని నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని, కుటుంబ సభ్యులకు తమ అండగా ఉంటామని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం నాయకులు కటిక యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, గౌతవరం మాజీ సర్పంచ్ సూర్నేని చిన్న రామకోటయ్య, పాపిశెట్టి శ్రీనివాసులు, బాకీ శివ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్రచికిత్సతో మూడుకిలోల కణతి గడ్డను వెలికితీసిన వైద్యులు

**గిద్దలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



అరుదైన శస్త్రచికిత్స ద్వారా ఓ మహిళ కడుపులోగల మూడు కిలోల కణతి గడ్డను వైద్యులు వెలికితీసిన వైనం గిద్దలూరు పట్టణంలోని విరించి వైద్యశాలలో శనివారం జరిగింది. గిద్దలూరు పట్టణంలోని విరించి వైద్యశాలలో ఓ మహిళ కడుపునొప్పి వ్యాధితో వైద్యశాలకు రావడంతో పరీక్షలు చేసిన వైద్యులు మహిళ కడుపులో కణతి గడ్డ ఉన్నట్లు గుర్తించారు. అనంతరం డాక్టర్ మేడిశెట్టి సావిత్రమ్మ, డాక్టర్ విరించి యాదవ్, డాక్టర్ గ్రీష్మ యాదవ్ వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స ద్వారా మహిళ కడుపులో ఉన్న మూడు కిలోల కణతిగడ్డను వెలికితీశారు. దీంతో మహిళ కుటుంబ సభ్యులు వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## స్టేట్ టాపర్‌గా యశ్వంత్ నాయక్

**గిద్దలూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



గిద్దలూరు మండలం బురుజుపల్లె తండాకు చెందిన బుక్కె యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అద్వితీయమైన ప్రతిభను కనబరచి స్టేట్ టాపర్‌గా నిలిచారు. విజయవాడలోని శ్రీచైతన్య ఐఐటి -జెఈఈ అకాడమి (రామన్ భవన్)లో యశ్వంత్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఎంపిసిలో 470మార్కులకుగాను 467మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. యశ్వంత్ తండ్రి బుక్కె కృష్ణనాయక్, కొమరోలు మండలం గుంతపల్లి ఎంపిపి పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ విద్యుద్ఘాతంతో మృతిచెందారు. తల్లి మంగమ్మ గిద్దలూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్నారు. గిద్దలూరు ప్రాంతానికి చెందిన యశ్వంత్ స్టేట్ టాపర్‌గా ప్రతిభను చాటడంతో పలువురు విద్యావేత్తలు, బంధుమిత్రులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## పొన్నలూరులో ఈదురు గాలుల బీభత్సం

**పొన్నలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పొన్నలూరుతో పాటు పరిసర గ్రామాలలో శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో పలు చోట్ల చెట్లు, ఇళ్లపై రేకులు గాలికి ఎగిరిపడ్డాయి. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్క సారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. తహశీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం, బస్టాండ్ సెంటర్లో చెట్లు ఈదురు గాలి దాటికి విరిగిపడటంతో ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. పొన్నలూరు మాజీ ఉప సర్పంచ్ నరాల మోహన్‌రావుకు చెందిన మూడు పొగాకు బార్నిల రేకులు గాలికి ఎగిరి దూరంగా పడటంతో భారీ ఆర్థిక నష్టం జరిగింది. అలాగే పలువురు రైతులకు చెందిన పందిళ్లలో ఉన్న పొగాకు పంట, కళ్ళల్లో ఆరబెట్టిన ఎండుమిర్చి తడవడంతో అసలే సరైన గిట్టుబాటు ధర లేక ఉన్న రైతుకు గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ అకాల వర్షం తీవ్ర నష్టం మిగిల్చిందని రైతులు వాపోతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానం సాధించిన పొన్నలూరు విద్యార్థిని

**పొన్నలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




పొన్నలూరు ప్రభుత్వ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని కాటా మధురవాణి సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను 472 మార్కులు సాధించి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి స్థానం సాధించినట్లు పొన్నలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కనపర్తి అభిషేక్ 1000 మార్కులకు గాను 923 మార్కులతో కళాశాలలో మొదటి స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 51 మంది విద్యార్థులు హాజరై 15 మంది ఉత్తీర్ణత పొందారని, ఇటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 45 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 16 మంది ఉత్తీర్ణత పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూపులో ప్రభుత్వ కళాశాలలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన కాటా మధురవాణితో పాటు ద్వితీయ సంవత్సరంలో కళాశాలలో ప్రథమ స్థానం సాధించిన కనపర్తి అభిషేక్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## టీ, టిఫిన్ దుకాణాలను తనిఖీ చేసిన సీఐ రామారావు

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



దర్శిలో పలు టీ దుకాణాలు, టిఫిన్ దుకాణాల సెంటర్ల వద్ద క్రికెట్ బెట్టింగ్ గురించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన దర్శి సీఐ వై.రామారావు. దర్శి పట్టణంలో ట్రాఫిక్ ఎస్సై భాష ఏఎస్సై రాంబాబు సిబ్బందితో కలిసి పట్టణంలో ఉన్నటువంటి పలు టీకేఫ్‌లు, టిఫిన్ సెంటర్లు వద్ద ఉన్నటువంటి యువకులను గుర్తించి వారిలో ఎవరికైనా క్రికెట్ బెట్టింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్‌లకు పాల్పడుతున్నారేమోనని, వారి మొబైల్ ఫోన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడిన లేదా క్రికెట్ బెట్టింగ్‌లను ప్రోత్సహించిన అటువంటి వారి గురించి సమాచారం గనుక ఉంటే స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.

## మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థుల విజయదుందుభి

**ముండ్లమూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




స్థానికంగా ముండ్లమూరులో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయఢంకా మోగించారు. నిన్నటి ఫలితాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపీసీలో 470 మార్కులకు గాను టి.రూపావతి 385, బైపీసీలో 440 మార్కులకు గాను చావల కావ్య 422 మార్కులు సాధించారు. రెండో సంవత్సరంలో ఎంపీసీలో 1000 మార్కులకు గాను జి.నాని 943, బైపీసీలో జాన్సీ 944లు మార్కులు సాధించి నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందించారు.

## గంగిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో గల టీడీపీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం గంగిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ నాయ కులు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. నివాళుల ర్పించిన వారిలో పట్టణ టీడీపీ అధ్యక్షులు యాదగిరి వాసు, దిరిశాల రామకృష్ణ, పుల్లలచెరువు చిన్న, దిరిశాల వెంకటరావు, మాల్యాద్రి, నాయకులు ఉన్నారు.

## మంగమ్మపల్లిలో ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

### - విజేతలకు బహుమతులు అందజేసిన రంగా బ్రదర్స్

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మంగమ్మపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ల మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దులతో బండలాగుడు పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పోటీలను టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రారంభించారు. పోటీల్లో పలు ప్రాంతాల నుంచి 12 జతల ఎద్దులతో పోటీ దారులు పాల్గొన్నారు. పోటీలను చూసేందుకు గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం విజేతలకు రంగా బ్రదర్స్, మువ్వా సాయి రంగయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి, మువ్వా సాయిబాబు, మువ్వా రంగ, నీటి సంఘం చైర్మన్ నందనవనం పెన్నా గురవయ్యలు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి కాలేజీ విద్యార్థుల విజయదుందుభి

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




శనివారం వెలువడిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర పరీక్ష ఫలితాలలో గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో కే.పూజిత 464/470, వై.రమ్య 462/470, జీవీ రజిని 459/470, ఎస్‌కే సాల్మన్ 457/470, ఎంపీసీ రెండవ సంవత్సరం విభాగంలో జీవీ సునీత 986/1000, బి.పూజిత 984/1000, బి.పావని 984/1000, కేవీ రాజశేఖర్‌రెడ్డి 983/1000 మార్కులు సాధించి మొదటి రెండవ సంవత్సరాలలో దర్శిలోని మొట్టమొదటి ర్యాంకులో విజయం సాధించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులతో పాటు అత్యున్నత ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపాల్ వెలుగోటి సుధాకర్‌రెడ్డి, కళాశాల డైరక్టర్లు గూడా రవికాంత్‌రెడ్డి, వెన్నపూస రమణారెడ్డి, కంట ఆదినారాయణ, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ఝాన్సీ మహిళా కళాశాల విద్యార్థుల ప్రతిభ

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




శనివారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో దర్శికి చెందిన ఝాన్సీ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ నందు 470మార్కులకు గాను దొడ్లేటి శైలజ 466 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది, అలాగే బైపీసీ నందు 470కి గాను కే.ఆదినారాయణ 461 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంకు సాధించారు. ద్వితీయ సంవత్సరం నందు ఎంపీసీ నందు 100 మార్కులకు గాను గోగులమూడి పావని 970 మార్కులు, బైపీసీ నందు 1000 మార్కులకు గాను బి.అంజలి 958 మార్కులు సాధించారు. విద్యార్థులను ఝాన్సీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.కోటిరెడ్డి, డాక్టర్ పి.ఝాన్సీ, కళాశాల ప్రిన్సిపాల్ వై.శివశంకర్, ఏవో శ్రీనివాసరావు, బీఈడీ ప్రిన్సిపాల్ టీవీ సురేష్‌కుమార్, ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## వృద్ధాశ్రమంలో రోహిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**ముండ్లమూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని కమ్మవారి పాలెం వాస్తవ్యులు అలికేపల్లి తిరుపతిరెడ్డి కుమారుడు అలికేపల్లి వెంకట రోహిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దర్శిలోని కురిచేడులో గల శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వృద్ధులకు అన్నదానం, పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన వారు తండ్రి అలికేపల్లి తిరుపతిరెడ్డి, తల్లి అలికేపల్లి శ్రీలక్ష్మి, అక్క అలికేపల్లి స్పందన ,నానమ్మ అలికేపల్లి చెన్నమ్మలు లు ఉన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ ధ్యేయం: గొట్టిపాటి

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



దర్శి మండలం రామచంద్రపురం గ్రామంలో శనివారం శ్రీసీతా రామాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మన మంచి ప్రభుత్వంలో మంచి ఆలోచనలతో మంచి కార్యక్రమాలతో ప్రజల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, మన కూటమి ప్రభుత్వంలో దేవుని ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవనం సాగిస్తూ స్వేచ్ఛగా ఇటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఉన్నారు. నేడు మన ప్రభుత్వంలో ప్రజల మధ్య వర్గ వైశమ్యాలు లేకుండా కుల మతాలకు అతీతంగా దైవ భక్తితో ప్రజలందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలను జరుపుకోవడం ఒక మంచి సాంప్రదాయమన్నారు. ఈ సాంప్రదాయం మన కూటమి ప్రషభుత్వంలోనే సాధ్యమని అర్ధమవుతుందన్నారు. ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తె మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు, పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బుడంగుంట బాలయ్య, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్న, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గౌతమి విద్యార్థుల ప్రభంజనం

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ నందు 470 మార్కులకు గాను కే.ప్రియాంక 463, ఎస్‌కే బండి ఉమర్ 463, ఈ.శ్రీహరినాథ్‌రెడ్డి 461 మార్కులు సాధించారు. బైపీసీ నందు 440 మార్కులకు గాను ఎం.రూతు 397, సీఈసీ నందు 500మార్కులకు గాను పి.గంగాభవాని 383, సీనియర్ ఎంపీసీ నందు 1000 మార్కులకు గాను కే.షణ్ముఖప్రియ 986, పి.ఓబుల్‌రెడ్డి 985, కే.వెంకట నవీన్ 985 మార్కులు సాధించారు. బైపీసీ నందు కే.తేజస్విని 964 మార్కులు సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కనుమర్ల గుండారెడ్డి, కళాశాల డైరక్టర్ ఏ.నాగేంద్రబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తుంగ వెంకట్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉసా రవి, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీపొట్టి శ్రీరాములు విద్యార్థుల ప్రతిభ

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




శనివారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పట్టణానికి శ్రీపొట్టి శ్రీరాములు విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొదటి సంవత్సరంలో ఎంపీపీ విభాగంలో 470 మార్కులకు గాను కొంకాల వెంకటం నాగలక్ష్మి 458, ఓడల ఏడుకొండలు 444, సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను గర్నెపూడి నంద 443, అంకసాని వెంకటేష్ 442 సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. బైపీసీ నందు 440 మార్కులకు గాను చెరుకుపల్లి సద్గుణకి 384 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం నందు 100 మార్కులకు గానుఎంపీసీ నందు ఓబులాపురం అనిత 926 మార్కులు సాధించింది. విద్యార్థులను కళాశాల యాజమాన్యం వివి నారాయణ, పెద్దిరాజు, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

శనివారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో దర్శి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. 93 మంది విద్యార్థులకు గాను 80 విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారని ప్రిన్సిపాల్ హసినాభాను తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు 1000 మార్కులకు గాను మిండాల సరస్వతి 966, సందు శ్రీలక్ష్మి 962, బైపీసీ నందు బెల్లా కల్పన 976, కే.భక్తసింగ్ 974, సీఈసీ నందు రాయల రాజేష్ 913 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం నందు 470 మార్కులకు గాను ఎం.లక్ష్మి తిరుపతమ్మ 458, ఎస్.దివ్య 454, బైపీసీ నందు బి.సాత్విక 428, కే.స్రవంతి 427 , సీఈసీ విభాగంలో ఎస్‌కే రిజ్వాన 371, ఎంఈసీ నందు ఏవీఎన్ సుస్మిత 375 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ హసినా భాను, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

## నేషనల్ క్రికెట్ టీంకు ఎంపికైన దర్శి యువకుడు కాలేషా

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



ఇండో - నేపాల్ కప్ 2025 ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఇండియా తరుపున ఆడేందుకు దర్శికి చెందిన షేక్ కాలేషా ఎంపికయ్యారు. నైన్ ఏ సైడ్ క్రికెట్ అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో షేక్ కాలేషాను నేషనల్ టీంకు ఎంపిక చేశారు. ఈ మేరకు ఆ సంస్థ నుండి కాలేషా కు ఉత్తర్వులు అందాయి. మే 26 నుండి 31 వరకు నేపాల్‌లో ఈ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతాయి. ఆల్ రౌండర్ ఆటగాడిగా కాలేషా ఇప్పటి వరకు రాణిస్తున్నారు. కాలేషా నేషనల్ టీంకు ఎంపిక కావడంపై పలువురు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ యువకుడు కాలేషా పేద కుటుంబంలో పుట్టిన యువకుడు కావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫలితాలు

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఫలితాల వివరాలను ప్రిన్సిపాల్ వి.మహాలక్ష్మమ్మ వెల్లడించారు. 85 శాతం ఉత్తీర్ణతతో మంచి మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ఎం.మానస 917, కే.త్రిపుర 917 మార్కులు సాధించి ప్రథమ స్తానంలో నిలిచారు. బైపీసీ గ్రూపులో బెన్ హిన్ 951 మార్కులు, హెచ్ఈసీ ఎం.కుమార్ 855, సీఈసీ ఎం.శివ 838, ఒకేషనల్ కోర్సులో కే.బ్లెస్సీ 889 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీపీ గ్రూపులో 38 కి గాను 34 మంది బైపీసీ గ్రూపులో 27 మందికి గాను 25, సీఈసీ 19 గాను 15, హెచ్ఈసీ 15 కు గాను 12 మంది, ఒకేషనల్‌లో 17 గాను 14 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే జూనియర్ ఇంటర్లో ఎంపీసీ 16 మందికి గాను 15, బైపీసీ 32 కు 26, సీఈసీ 19కి 16, హెచ్ఈసీ 19 కి గాను 11, ఒకేషనల్ 18 మందికి గాను 16 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ వి.మహాలక్ష్మమ్మ తెలిపారు.

## అగ్నిప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దదోర్నాల సుందరయ్య కాలనీలో శనివారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో పూడి గుడిసె దగ్ధమైంది. ప్రమాదం ఎలా జరిగిందో తెలియనప్పటికి గుడిసె వెనుక వైపు నుండి మంటలు చెలరేగాయని దీంతో చుట్టు పక్కల వాళ్ళు వచ్చి మంటలను ఆర్పారు.

## సిమెంట్‌రోడ్డు పనులు ప్రారంభించిన టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్య క్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సిమెంటు రోడ్ల నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బైసి రామకోటిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల నాయకులు కత్తి తిరుపాలు, కొప్పుల బాల వెంకటేశ్వరరెడ్డి, గంటా ఆదినారా యణరెడ్డి, హరినాథ్‌రెడ్డి, దుగ్గెంపూడి అంకిరెడ్డి, గంట పెద్దిరెడ్డి, మొండెద్దు చిన్నపరెడ్డి, గంటా రవీంద్రారెడ్డి, ఎక్కంటి వెంకట నారాయణరెడ్డి, కత్తి కిషోర్, కత్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

**బల్లికురవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పర్యటించనున్న కార్యక్రమ వివరాలను మంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఉదయం నుండి 10గంటల వరకు చిలకలూరిపేటలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండెదరు. 11గంటలకు అద్దంకి మండలం కలవకూరు గ్రామం, ఉదయం 11.30గంటలకు జే.పంగులూరు మండలం ముప్పవరం గ్రామం, మధ్యాహ్నం 1గంటలకు ఉండవల్లి-విజయవాడ. ఈ కార్యక్రమాలలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గొట్లగట్టు కేజీబీవీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో 57 శాతం ఉత్తీర్ణత

**కొనకనమిట్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల విద్యలయంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 57 .14 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేఖ తెలిపారు. 14 మంది పరీక్షలు రాయగా 8 మంది పాస్ అయ్యారని, 470 మార్కులకు గాను 340 మార్కులు కందుల రుక్మిణికి వచ్చాయని, ద్వితీయ సంవత్సరంలో 14 మంది పరీక్షలకు హాజరు కాగా 8 మంది పాస్ అయ్యారని అన్నారు. 1000 మార్కులకు గాను అత్యధికంగా 747 మార్కులు కుంచాల మహేశ్వరి సాధించినట్లు చెప్పారు.

## వెలుగొండ గురుకులం ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు

**కొనకనమిట్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

మండలంలోని వెలుగొండ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 47.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీసీ లో 28 మంది పరీక్షలు రాయగా 15 మంది పాస్ అయ్యారు. 470 మార్కులకు గాను అత్యధికంగా ఎం.అజాద్‌కు 370 మార్కులు సాధించారు. బైపీసీలో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6 మంది ఉత్తీర్ణులు అయ్యారు. అత్యధికంగా 402 మార్కులు జి.వెంకటేశ్వర్లు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 77శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ గ్రూపులో 18 మందికి గాను 14 మంది ఉత్తీర్ణులయ్యారు. 1000 మార్కులకు గాను అత్యధికంగా 907 మార్కులు బి.రవితేజ సాధించారు. బైపీసీలో 14 మంది పరీక్షలు రాయగా 10 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఏ.సిద్దార్థ అనే విద్యార్థికి 916 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.

## తిరునాళ్లలో గట్టి బందోబస్తు - సీఐ ఖాజావలి

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మంగమ్మపల్లి గ్రామంలోని శ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి తిరునాళ్లకు గట్టి బందోబస్తు చర్యలను చేపడుతున్నామని కనిగిరి సీఐ ఖాజా వలి తెలిపారు. శనివారం మంగమ్మపల్లిలో తిరునాళ్లకు తీసుకుంటున్న చర్యలపై ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీసులతో సీఐ సమావేశం నిర్వహించారు. తిరునాళ్లలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు, పోలీసు సిబ్బందికి సీఐ సూచించారు. ప్రశాంతంగా తిరునాళ్ల జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ఎస్సై కే.మాధవరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మంగమ్మపల్లి గ్రామంలో వెలసి శ్రీశ్రీశ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ల మహోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దులతో బండలాగుడు పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం ముఖ్య అతిధులుగా టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**

చట్టవ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన వారెంతటి వారైనా పోలీసు వారు తీసు కునే చర్యలకు గురికాక తప్పదని ఎస్సై టి.కిషోర్‌బాబు హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆర్టీసీ డిపో పామూరు పాత చెరువు కట్ట నెల్లూరు రోడ్డు హైవే జంక్షన్ ఇరువురు రోడ్డు వద్ద గల పైపులు ఫ్యాక్టరీ వద్ద గంజాయి, మద్యం సేవించేందుకు యువతకు అనువైన ప్రాంతాలుగా ఉండటంతో సిబ్బందితో ఆ ప్రాంతాలను పరిశీలించగా యువత కొంత మంది ఉండటం వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి నాలుగు గంటల పాటు కౌన్సిలింగ్ ఇవ్వడమే కాక తప్పుడు పనులు చేసినా, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో అక్కడక్కడ కోడి పందాలు, పేకాట నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిపై తీసుకునే చర్యలు మామూలుగా ఉండవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడుతుంటారని, యువత ముఖ్యంగా చెడు మార్గాల వైపు పయనిస్తుందని ఎస్సై తెలిపారు. మంచిమార్గంలో నడవకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎక్సైజ్ ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీనివాసరావు

**సింగరాయకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



సింగరాయకొండ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్ శ్రీనివాసరావుకు ఎక్సైజ్ ఎస్సైగా పదోన్నతి లభించింది. ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్‌కు పదోన్నతులు కల్పించడంలో భాగంగా ఈ పదోన్నతికి ఎంపిక చేశారు. శనివారం ఈ మేరకు ఎక్సైజ్ సిఐ ఎం శివకుమారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకొని ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అక్రమంగా బెల్టుదుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

### ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్

## సమావేశంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య రగడ

**సంతనూతలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం జరిగిన మండల స్థాయి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ సమావేశంలో జిల్లా ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరక్టర్ జి.జోసఫ్ కుమార్ సమక్షంలో గతంలో జరిగిన ఉపాధి హామీ పనుల నిర్వహనపై టీడీపీ, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం, రగడ చోటు చేసుకుంది. 2023-24 ఆర్ధిక సంవత్సరానికి సంబందించి సంతనూతలపాడులో జరిగిన ఉపాధి హామీ పనుల్లో పనులు చేపట్టకుండా అవినీతి జరిగిందని టీడీపీ నేతలు మందాడి వెంకటేశ్వర్లు, ముప్పరాజు శ్రీనివాసరావు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్‌బాబు, ఎన్.మాధవిలత, నారాయణస్వామి చౌదరి, శ్రీనివాసరావు తదితరులు దీనిపై సమావేశంలో ధ్వజమెత్తారు. రహదారి నిర్మించకుండా నిధులు చెల్లించారని, అదేవిధంగా ఉపాధి కూలీలతో హైస్కూల్, మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల గ్రౌండ్లో పనులు చేపట్టారని, దీనిపై పూర్తిగా ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకోవాలని మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనులలలో అవినీతి జరగలేదని, ఉపాధి కూలీలకే నేరుగా వారి అకౌంట్లో చేసిన పనులకు నిధులను వేసి చెల్లించారని ఎక్కడ బయట ఎవ్వరు నిధులు అక్రమంగా డ్రా చేయలేదని ఉపాధి పనులు ఎక్కడ మా సొంతంగా చేయలేదని కే.పెద్దబ్బాయి, టి.మోహన్‌రావు, బి.శ్రీనివాసరావు, ఎస్.రాజబాబు తదితరులు దీనిపై సమావేశంలో అధికారులకు వివరించారు. టీడీపీ, వైసీపీ నేతల మధ్య చాలా సేపు దీనిపై రగడ చోటు చేసుకుంది. మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, పీడీ జోసఫ్ కుమార్‌కు ఈ పనుల నిర్వహనపై వివరించారు. సోషల్ ఆడిట్ బృందం సంతనూతలపాడు గ్రామ పంచాయతీలో జరిగిన పనులపై పీడీ జోసఫ్ కుమార్‌కు తెలియజేశారు. దీనిపై విచారణ చేపడతామని పీడీ జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు ఆదేశాల మేరకు ఇరు పార్టీల రగడపై పోలీసు బందోబస్తు విచ్చేశారు. ఈఈ సమావేశంలో ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఏపీవో వాసంతి, ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, పంచాయతీ రాజ్ ఏఈ వీరాంజనేయులు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, ఎస్ఆర్‌పీసీఆర్ ఎన్.మూర్తి, విజిలెన్స్ సీఓ ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీడీపీ, వైసీపీ నేతలు, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో కమలా విద్యార్ధుల విజయభేరి

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్ధులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారని కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో దేవండ్ల అశోక్ 470 మార్కులకుగాను 465మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం, పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారని, తరువాత స్థానంలో గర్రె నిశ్చల 463మార్కులు, షేక్ సబిహ 463మార్కులు, 460మార్కులకు పైగా 10మంది విద్యార్ధులు సాధించారని, అలాగే బైపిసి విభాగంలో షేక్ షాహిన్ 440మార్కులకు 433మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానం, లింగాల ప్రిస్కిళ్ల 44మార్కులకుగాను 431మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపిసి విభాగంలో టి జిష్ణు సాయి ప్రణవ్ 1000మార్కులకుగాను 982మార్కులతో కళాశాలలో మొదటి స్థానం, బైపిసి విభాగంలో ఇమ్మడి కిరణ్ 978మార్కులతో మొదటి స్థానం సాధించారు. అత్యుత్తమ మార్కులతోపాటు అత్యధిక పాస్ పర్సెంటేజీతో మా విద్యార్థులు ముందున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కమలా విద్యాసంస్థల కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్ మా అధ్యాపకులు సాధారణ విద్యార్ధులతో కార్పోరేట్ సంస్థలకు ధీటుగా పోటీపడి రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యార్ధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మార్కాపురం తహశీల్దార్‌కు తప్పిన పెనుప్రమాదం

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



మార్కాపురం తహశీల్దార్ చిరంజీవికి పెను ప్రమాదం తప్పింది. శనివారం ఉదయం మార్కాపురం నుంచి ఒంగోలుకు కారులో స్వయంగా తానే కారు నడుపుతూ వెళ్తుండగా పొదిలి సమీపంలో కారు బోల్తాపడిన సంఘటన చోటుచేసుకుంది. తహశీల్దార్ చిరంజీవికి స్వల్పగాయాలైనట్లు తెలిసింది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో కారు తిరగబడినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

## టాపర్లుగా నిలిచిన విద్యార్ధులకు అభినందనలు : ప్రిన్సిపల్ సుధాకర్ రావు

**రాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్ధులకు ప్రిన్సిపాల్ జి సుధాకర్ రావు అభినందనలు తెలియజేశారు. మండల కేంద్రమైన రాచర్ల ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి సంబంధించి 66మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 54మంది ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 94మంది పరీక్షలకు హాజరు కాగా 79మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షల్లో 82శాతం, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మొదటి సంవత్సరంకు సంబంధించి బైపిసి విద్యార్ధిని బి పుష్పలత 440మార్కులకు గాను 430మార్కులు, సిఈసి విద్యార్ధినీ షేక్ ఆసియా 500కు గాను 485మార్కులు, ఎంపిసి విద్యార్ధిని వై అనూష 470కుగాను 418మార్కులు సాధించారని అలాగే ద్వితీయ సంవత్సరంకు సంబంధించిఎంపిసి విద్యార్ధిని దుర్గ తిరుమల 1000మార్కులకుగాను 960మార్కులు, బైపిసి విద్యార్ధి రామ్ చరణ్ తేజ 1000మార్కులకు గాను 970మార్కులు, సిఈసి విద్యార్ధిని షేక్ జాస్మిన్ 1000మార్కులకుగాను 938మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని ఆయన తెలిపారు. పరీక్షల్లో తప్పిపోయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి మేనెలలో జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు సిద్దం చేసి ఆ పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా తమవంతు కృషిచేస్తామని ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన రంగస్వామి బ్రహ్మోత్సవాలు

**రాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



మండలంలోని జేపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జేపి చెరువు నుండి స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక వాహనంపై అలంకరించి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపుగా దేవస్థానానికి తరలించారు. అనంతరం రంగస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు స్వామివారికి పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ సాయంత్రం నాలుగు గంటలకు అంకురార్పణ, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, ధ్వజారోహనం, శేషవాహనము, హనుమంత వాహనం, రాత్రి 7గంటలకు పూలంగిసేవ, శేష వాహనం, రాత్రి 8.30గంటలకు ధ్వజారోహణం, రాత్రి 10గంటలకు శ్రీరంగనాయక స్వామివారి అలంకారం, రాత్రి 2గంటలకు హనుమంత వాహనం, శ్రీరాములవారి అలంకారం, తదితర కార్యక్రమాలు ఉభయదాతల సహకారంతో ఆలయ నిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య నిర్వహించఆరు. ఈ సందర్భంగా భక్తులను ఆహ్లాదపరిచేందుకు సాయంత్రం నాలుగు గంటలకు కోలాటం, రాత్రి 9గంటలకు సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు, అభిషేకాలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి అవసరమైన వసతులు కల్పించామని ఆలయ సిబ్బంది తెలిపారు.

## ఆరు బాటిల్స్ అక్రమ మద్యం పట్టివేత

**సింగరాయకొండ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



జరుగుమల్లీ మండల కేంద్రంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఎం శివకుమారి తెలిపారు. జరుగుమల్లి గ్రామ పరిధిలో గోపిశెట్టి సురేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఆరు మద్యం బాటిళ్లను అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై రాజశేఖర్ నాయుడు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీగౌతమి కళాశాల ప్రభంజనం

**చీరాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా విడుదల చేసిన ఇంటర్‌ప్రథమ, ద్వితీయ పరీక్షఫలితాలలో శ్రీగౌతమి జూనియర్‌కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభకనపరిచారు. శనివారం స్థానికశ్రీగౌతమి కళాశాల ప్రాంగణంలో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్ ఎం.వెంకటేశ్వర్లు(ఎంవీ) మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు క్రమశిక్షణతో వారిని తీర్చిదిద్దుతామన్నారు. శ్రీ గౌతమి కళాశాల అన్ని విభాగాలలో నిలకడైన, ఘనమైన ఫలితాలు సాధించి తన విశిష్టతను మరో మారు చాటుకుందన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో దుబ్బు సాహితి, బి.పూర్ణ, పృథ్వి 465 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారని, బి.చంద్రిక, డి.గీతిక, ఎస్‌కే రిజ్వానా, జే.చరిత, ఎస్ కౌశిత్ సాయి నాగ 464 మార్కులతో రెండో స్థానంలో నిలిచారన్నారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో కే.చంద్రిక 434 మార్కులతో టౌన్ ఫస్ట్ రాగా, ఆర్.స్నేహిత 433 మార్కులతో టౌన్ సెకండ్ సాధించారన్నారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో వై.జయద్ధు, పి.యోగానంద్ 988 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా వై.కార్తీక్ మహేంద్రరెడ్డి 987, కే.యామిని 985మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో సజ్జా చైతన్య వాణి, డి.కమల కుమారి 982 మార్కులతో టౌన్ ఫస్ట్ రాగా, ఏ.వివేక్ వర్ధన్ 971 మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి శ్రీ గౌతమి విద్య సంస్థల మేనేజింగ్ డైరక్టర్ ఎం.వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు.

### ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో

## ప్రతిభ కనపరిచిన శ్రీసూర్యవిద్యానికేతన్ విద్యార్థులు

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



ఐఎన్‌టీఎస్ఓ(ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) తరుపున నిర్వహించిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్, జీకే పరీక్షలో శ్రీ సూర్య విద్యానికేతన్ విద్యార్థులు ఎంతో ప్రతిభను చూపించి మెరిట్ సర్టిఫికేట్స్, గోల్డ్ మెడల్స్, బహుమతులు అందకున్నారు. వారిలో 4వతరగతికి చెందిన హేమంత్ శ్రీ కార్తికేయ 2వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా 3,4,5 ర్యాంకులతో పాటు 5గురు కన్సోలేషన్ ప్రైజ్ సాధించారు. 2వ ర్యాంకు తెచ్చుకున్నటువంటి హేమంత్‌శ్రీ కార్తికేయను మేనేజర్‌మెంట్, టీచర్స్ అభినందించారు. ర్యాంకర్స్‌ను అభినందిస్తూ స్కూల్ తరుపున 19 గోల్డ్ మెడల్స్ సాధించిన శ్రీ సూర్య విద్యానికేతన్ పిల్లలను అభినందించడం జరిగింది.

## ఉప్పలపాడు పోషణ పక్వాడా కార్యక్రమం

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండలంలోని సీహెచ్ ఉప్పలపాడులో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూజర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సకాలంలో అందిస్తూ తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించే విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూలేకి నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు

**టంగుటూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టంగుటూరులో మాజీ ఎంపీటీసీ బొడ్డు సతీష్ ఏర్పాటు చేసిన సభకు రాష్ట్ర జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ నాయకులు పాశం వెంకటేశ్వర్లు, బొట్ల సుబ్బారావు, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొఘల్ కాలేష బేగ్, ఎరుకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, రాష్ట్ర దళిత నాయకులు నూకతోటి పేరయ్య, మాల ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులుతుళ్లిబిల్లి అశోక్‌బాబు, బక్క తిరుమల రావు, కందిపాటి కృష్ణారావు, బొట్ల మాల్యాద్రి, కాకర్లపూడి వేణు, పైనం మధు, చింతబోయిన నరేశ్, షేక్ మౌలాలి, దేవలు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### జిల్లాలో ఉపాధి పనుల్లో రోజుకు

## 92వేల మంది కూలీలకు పనులు నిర్వహణ : పిడి జోసఫ్‌కుమార్

**సంతనూతలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉపాధి పనులకు సంబంధించి రోజుకు 92వేల మంది కూలీలు పని చేస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ జి.జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలకు దినసరి వేతనం రూ.300 నుంచి రూ.307 రూపాయలు లభించేలా ఉపాధి సిబ్బంది కొలతలు ఇవ్వాలన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను జిల్లాలో కోటి 11 లక్షల ఉపాధి కూలీలు టార్గెట్ కలవన్నారు. సంతనూతలపాడు మండలంలో నేడు రోజుకి 1125 మంది ఉపాధి కూలీలు ఉపాధి పనుల్లో పని చేస్తున్నారన్నారు. ఫారంఫండ్స్, నీటి తొట్లు, పంట కాలువలు, చెరువులు శుభ్రత, ఉపాధి కూలీల దినసరి వేతనం రూ.290లు తగ్గకుండా ఉపాధి కొలతలు ఇవ్వాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఇవి పంచ ప్రాధాన్యత కలవన్నారు. ఉపాధి హామీ పథకం పనులలో సిబ్బంది రోజు రోజుకు కూలీల హాజరు శాతాన్ని పెంచాలని పీడీ జోసఫ్ కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, ఎస్ఆర్‌పీసీఆర్ ఎన్.మూర్తి, విజిలెన్స్ సీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ గోమరణాలపై మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి

## అసత్య ప్రచారంపై ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఖండన

**సంతనూతలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



తిరుమల గోమరణాలు జరుగుతున్నాయని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాలపై శనివారం సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు మనోభావాలను దెబ్బతీసేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కరుణాకర్‌రెడ్డి ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తిరుమల లో రోజుకు 100 ఆవులు చనిపోతున్నాయని ఆరోపణలు అవాస్తవమన్నారు. గోసంరక్షణపై టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి 260 మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. కరుణాకర్‌రెడ్డి ఆరోపణ లు ఎవ్వరు నమ్మవద్దన్నారు. టీటీడీ గో సంరక్షణపై ప్రత్యేక చర్యలను చేపట్టిందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వెల్లడించారు.

## 750కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ కాపర్ కాయిల్ దొంగతనం

## - సుమారు రూ.6లక్షలు నష్టం

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



దర్శిలోని ఎన్‌స్ప్రీ చెరువుకు సంబంధించిన మోటార్లు కొట్టే 750 కేవీ ట్రాన్స్‌ఫార్మర్స్‌కి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ కాపర్ కాయిల్స్ దొంగతనం జరిగింది. ఇది శనివారం వెలుగులోకి వచ్చిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో గుర్తు తెలియని దుండగులు కాయిల్ దొంగతనం చేశారని వీటి విలువ సుమారు ఆరు లక్షల దాకా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**పొన్నలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పొన్నలూరు చైత్ర మాస పౌర్ణమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం, నాగిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తమ కోర్కెలు ఆ దేవుడికి చెప్పుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం జరిపారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

**మద్దిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**




మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో వెల్లంపల్లి, కొలసనకోట గ్రామాలలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సీడీపీఓ పీఆర్ ఇవాంజెలిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమం నందు ఇంటి విషయాలలో పురుషుల యొక్క పాత్ర, తల్లులకు ఇంటి పనుల్లో సహాయం చేయడం, తల్లి సంరక్షణ పోషకాహారం అందించడంలో తోడ్పడటం గురించి పురుషులలో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు కాంప్లిమెంటరీ ఫీడింగ్ ఆరు నెలలు తగినంత సురక్షితమైన వాతావరణం, తగినంత మోతాదులో, సముచితమైన కాంప్లిమెంటరీ ఆహారాలపై అవగాహన కార్యకలాపాలు చేశారు. ఈ కార్యక్రమం నందు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మీ, జి.పద్మావతి, సీహెచ్ శివ నాగరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు,తల్లులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**మద్దిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియనటువంటి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని హర్షిని కాలేజీ దాటిన తర్వాత ఏడుగుండ్లపాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి బస్సు షెల్టర్ పక్కన 35 నుండి 45 సంవత్సరాల వయస్సు గల ఒక మగ వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెంది ఉన్నాడు. చనిపోయిన వ్యక్తి చెస్ట్‌పైన సరోజా అని పచ్చబొట్టు రాయబడి ఉంది. ఇతనికి సంబంధించినటువంటి ఎటువంటి ఆనవాళ్లు దొరకలేదు. ఈ ఘటనపై స్థానిక వీఆర్వో కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు స్థానిక ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ఎవరికైనా సంబంధించినటువంటి వ్యక్తులు తప్పిపోయినట్లయితే, ఈ అనుమానస్పద వ్యక్తిని గుర్తుపట్టినటువంటి వారు మద్దిపాడు పోలీసు స్టేషన్ సంప్రదించి తగు సమాచారాన్ని ఇవ్వగలరని స్థానిక ఎస్సై బి.శివరామయ్య కోరారు.

## విద్యార్థి విభాగం కార్యదర్శిగా రవీంద్రనాథ్ ఎంపిక

**మద్దిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండలంలోని బసవన్నపాలెం గ్రామానికి చెందిన గుంతోటి రవీంద్రనాథ్‌ను రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కార్యదర్శిగా నియమిస్తున్నట్లు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం నుండి లేఖ అందింది. ఈ క్రమంలో గుంతోటి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యలను క్రమశిక్షణతో నెరవేరుస్తానని తెలిపారు. తనపై నమ్మకముంచి ఈ పదవి తనకు రావడానికి కృషి చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ,మాజీమ ంత్రి మేరుగ నాగార్జునకు, జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశాయి.

### ఎమ్మెల్యే కందులకు స్వాగతం పలికిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని

**కొనకనమిట్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



యునైటట్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ తెలుగు ఫోరమ్ ఆహ్వానం మేరకు అమెరికాలోని పలు నగరాల్లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి హైదరాబాద్‌లోని ఎయిర్ ఫోర్టుకు చేరుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ప్రభుత్వవిప్ కూన రవికుమార్‌లకు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందులను ఆప్యాయంగా అలింగం చేసుకున్నారు.

**ఎమ్మెల్యే కందులకు స్వాగతం పలికన ఆవులూరిః**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, చీఫ్ వీప్ కూన రవికుమార్‌లు అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వస్తున్న సందర్భంగా హైదరాబాద్ విమానాశ్రయంలో శనివారం తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి స్వాగతం పలికారు. వీరితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## సంజీవని వృద్ధ అనాధాశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేత

**గిద్దలూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



సామాజిక సేవా దృక్పధంతో ముందజ వేసునతన్న ఓర్నన్ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం సంజీవని వృద్ధ అనాధాశ్రమానికి నిత్యావసర వస్తువులను అందజేసింది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బద్దీటి అల్లూరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో నివశిస్తున్న వృద్దులకు అవసరమైన వస్తువులు, ఆహార పదార్థాలు, దైనందిన వినియోగ సరుకులు, తదితర సరుకులను అందజేయడం జరిగింది. సేవ ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలన్న ఆశయంతో ఫౌండేషన్ ముందుకు సాగుతొందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బద్దీటి అల్లూరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సైతం పాల్గొన్నారు.

## స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి

**కొండపి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని కొండపి సిఐ సోమశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ సిబ్బందితో డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిబ్బంది కచ్చితంగా ప్రతిరోజు శారీరక వ్యాయామం చేసి ఫిట్నెస్ మెరుగుపరచుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. కేసుల పరిశోధనలో సాంకేతికతను ఉపయోగించి ముద్దాయిలను పట్టుకోవాలని అన్నారు. సర్కిల్ పరిధిలోని ఆయా స్టేషన్లకు సంబంధించి ప్రతి గ్రామానికి ఒకొక్క సిబ్బందిని నియమించామని ఎవరికి నియమించన గ్రామాలలో వారు జరిగే ప్రతి కార్యక్రమాన్ని పరిశీలించి స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియపరచాలని అన్నారు. గ్రామాలలోని రౌడీషీటర్లు సస్పెక్ట్ షీట్లు కలిగిన వారి కదలికలను గమనిస్తూ వారిపై నిఘా ఉంచాలని తెలిపారు. ప్రజలకు సిసి కెమెరాలపై అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఎటువంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించవద్దని నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎస్సై రమేష్ బాబు, కొండపి ఏఎస్సై అంకారావు, సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటర్ పరీక్షా ఫలితాల్లో

## ప్రతిభ చాటిన చాణక్య కళాశాల విద్యార్థులు

**కొండపి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

గతనెలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షా ఫలితాలు శనివారం విడుదలకాగా ఈ ఫలితాల్లో కొండపిలోని చాణక్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.

**చాణక్య కళాశాల విద్యార్థుల ప్రతిభ :**

శనివారం ప్రకటించిన పరీక్షా ఫలితాలలో చాణక్య కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో సీనియర్ ఇంటర్మీడియట్‌లో 98మంది విద్యార్థినీలు పరీక్షలకు హాజరు కాగా 96మంది ఉత్తీర్ణత సాధించి 97.96శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వంకధార దివ్యశ్రీ ఎంపిసిలో 937 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం సాధించిందని అలాగే కార్తీక్ రెడ్డి ఎంపిసిలో 925మార్కులతో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. 900మార్కులకు పైగా ముగ్గురు విద్యార్థినీలు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 111మంది విద్యార్థినీలు పరీక్షలు రాయగా అందులో 103మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం నమోదు అయిందన్నారు.జూనియర్ ఇంటర్‌లో రాజ్‌కుమార్ ఎంపిసిలో 470కు 440 మార్కులు సాధించగా 400మార్కులుపైగా సాధించిన విద్యార్థులు నలుగురు ఉన్నట్లు ఆమె తెలిపారు.

**కె ఉప్పలపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సత్తా :**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల కాగా పరీక్షలలో కె ఉప్పలపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటి మంచి ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు సుసన్న కుమార్ తెలిపారు. జూనియర్ ఇంటర్ పరీక్షలకు 10మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 8మంది ఉత్తీర్ణత సాధించి 80శ్శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసిలో శాలినికి 440కు 368మార్కులు, ఎంపిసిలో దుర్గశరణ్యకు 470కు 348మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 8మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారని, ఎంపిసిలో మధులత 874మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానం సాధించినట్లు, బైపిసిలో అంజలి అనే విద్యార్థిని 848మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు.

## అట్టహాసంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**





యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకంరోడ్డులో ఉన్న గౌతమిహైస్కూల్ నందు శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జి.త్రిపుర రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా గౌతమి విద్యాసంస్థల అధినేత కనుమర్ల గుండారెడ్డి, మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు హజరైనారు.గూండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అనుకులమైన వాతవారణంలో హైస్కూల్ నిర్వహించడం జరిగిందని ఈతరం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించాలని ముఖ్యఉద్దేశంతో విద్యా విధానంలో తో పాటు ఆట,పాటలతో విద్యాను నెర్పించడం జరుగుతుందన్నారు.చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిపికేట్లను వారి తల్లిదండ్రుల ఆద్వర్యంలో అందజేరు.అనంతరం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంఇవో2 మల్లానాయక్, హైస్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు ఆసక్తిగా పాల్గొని విజయవంత చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమీ విద్యార్థుల విజయభేరి

**యర్రగొండపాలెం,ఏప్రిల్12,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని గౌతమీజూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో విద్యార్థులు విజయ ఢంకా మెగించారని కళాశాల ఛైర్మన్ కనుమర్ల గుండా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ సంవత్సరం ఫలితాలలో యంపిసి నందు 1000కి982 మార్కులు సాధించిన గుడిపాటి బన్నీ పట్టణంలో ప్రథమ స్దానంగా నిలిచాడు.977మార్కులతో వి.శేశిరేఖ,971మార్కులతో సిహెచ్ వాసంతి,ప్రథమ సంవత్సర ఫలితాల్లో యంపిసి 470కి 455మార్కులతో పట్టణంలో రెండవ స్దానం టి.వెంకట నరేంద్ర,449మార్కులతో జి.ధనుష్,445మార్కులతో పి.చైతన్యకుమార్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని వారికి వారికుటుంబ సభ్యులకు మరియు అధ్యాపక సిబ్బందికి అభినందించారు.

## జయ ఆగ్రో ఏజెన్సీ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**జె.పంగులూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండలంలోని కశ్యాపురం గ్రామ వాస్తవ్యులు ఉప్పుటూరి బంగారుబాబు, రామాంజనేయులు నూతనంగా రేణింగవరంలో ఏర్పాటు చేసిన జయ ఆగ్రో ఏజెన్సీని విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్దానిక తెదేపా నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మన్నే

**కొరిశపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మేదరమెట్ల దక్షిణ బైపాస్ రోడ్‌లోని వై.జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన రాయల్ రెస్టారెంట్‌ని టిడిపి సీనియర్ నాయకులు, మేదరమెట్ల ప్రముఖుడు మన్నే రామారావు ప్రారంభించారు. శనివారం ఉదయం 10గంటలకు తన అనుచరులతో కలిసి ఆయన రెస్టారెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ మన్నే దుర్గారావు, నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, టిడిపి నాయకులు చెన్నుపాటి హరిబాబులతోపాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాయల్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రతిభ

**అద్దంకి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని రాయల్ జూనియర్ కాలేజి, ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపిసి గ్రూపు ఫలితాలలో చినక్టొపల్లి గ్రామానికి చెందిన కంచుగంటి నందిని విద్యార్థిని 1000మార్కులకు గాను, 986 మార్కులు రాగ, అద్దంకి టౌన్ ఫస్ట్ సాధించింది. అదే విధంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ సి.ఇ.సి. గ్రూపులో నల్లబోతుల యోగానంద్, 500 మార్కులకు గాను, 458 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసి గ్రూపులో రమావత్ సాయి కళ్యాణ్ మార్టూరుకు చెందిన విద్యార్థి 470 మార్కులకు గాను, 462 మార్కులు సాధించి, అద్దంకి టౌన్ ఫస్ట్ సాధించారు. అదే విధంగా రాయల్ జూనియర్ కాలేజిలో ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం 94 శాతం, రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 95శాతం విద్యార్థులు ప్రతిభ సాంధించారని, కాలేజి యాజమాన్యం ప్రిన్సిపాల్ తన్నీరు శ్రీనివాసరావు, డైరెక్టర్ మాగంటి రాఘవ, కరస్పాడెంట్ పోలవరపు శ్రీనివాసరావులు తెలిపారు. అదే విధంగా ఈ ఫలితాలలో బెల్లంకొండ యశ్వని జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470గాను, 465 మార్కులు సాధించి, రాష్ట్రంలోని అగ్రస్దానంలో నిలిచింది.

## ఘనంగా పెళ్ళూరి వారి వివాహా వేడుక

**అద్దంకి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పనిచేసిన పూర్వపు ఎసి సుభద్ర, రవికుమార్ దంపతుల కుమార్తె వివాహం శుక్రవారం రాత్రి గుంటూరులోని విఆర్‌కె గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరిగింది. మొక్కపాటి సిదార్ధతో పెళ్ళూరి సాయి రమ్య మేఘన వివాహం అత్యంత వైభవంగా జరగగా పలువురు ప్రముఖులు ఈ వివాహానికి హజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో దేవ స్దాన మాజీ ఛైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్, ట్రస్టీలు జమ్మలమడక రమాదేవి హనుమంతరావు, కుందుర్తి రాఘవ రెడ్డి దంపతులు, ఎసి తిమ్మానాయుడు, ఆలయ పూజారులు, సిబ్బంది ఉన్నారు.

## సంతమాగులూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**- అధ్యక్షులుగా కంచర్ల సుబ్బారావు, కార్యదర్శిగా కాలేషావలి**

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు), ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండల ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా అందరు ఐక్యం గా మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతమాగు లూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం సీనియర్ జర్నలిస్ట్ మరియు ఏపీయూడబ్ల్యుజే ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు బలుసుపునూరి కృష్ణారెడ్డి సమక్షంలో జరిగిన మండల పాత్రికేయుల సర్వ సభ్య సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏడాదిపాటు అనగా 2026 మార్చి 31 వరకు విధులు నిర్వహించే నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కంచర్ల సుబ్బారావు, కార్యదర్శిగా షేక్ కాలేషావలి, సహయ కార్యదర్శిగా షేక్ నాగూర్, కోశాధికారిగా మొగిలి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా శేషుబాబు, పాలెబొయిన బాలాంజనేయులు,షేక్ ఖాదర్ మస్తాన్ లను సమావేశంలోని పలువురు ప్రతి పాదించగా సామవేశం ఏకగ్రీవగా ఆమోదం తెలిపింది. ఈ కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ బలుపునూరి కృష్ణారెడ్డి వ్యవహరిస్తారు. ఈ సమావేశంలో పాత్రికేయులు గురునాదం ఆంజనేయులు, ఓర్సు కొండలరావు, బలుపునూరి వెంగళరెడ్డి, నెల్లూరి అశోక్ కుమార్, బీవరపు మారుతీ సుబ్బారావు, అంగల కుదిటి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన మనబాల భారతి హైస్కూల్ విద్యార్దినులు

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు), ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



మండలంలోని పుట్ట వారిపాలెం గ్రామ పంచా యితి పరిధిలోని మన బాలభారతి హైస్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లోనే తమ సత్తా చాటి బాలభారతి హైస్కూల్ ప్రతిష్టను నిలిపారు. 2023-24 పదవతరగతి పరీక్షా ఫలితాల్లో మన బాల భారతి నుండి 566/600 సాదించిన బలుపునూరి ఉదయ లక్ష్మి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 465/470 సాదించంది. ఆలెళ్ళ కోమలి పదిలో 568/600 కాగా ఇంటర్ లో 461/470 సాదించింది, తోట్టెంపూడి కోకిల పదిలో 582/600 సాదించగా ఇంటర్‌లో 458/470 సాదించింది, ఈర్ల యశస్వని పదిలో 553/600 కాగ ఇంటర్‌లో 456/470 సాదించింది. మానుకొండ సుస్మిత పదిలో 550/600 కాగా ఇంటర్‌లో 453/470 సాదించింది,నూతలపాటి వర్ష పదవ తరగతిలో 550/600 కాగా ఇంటర్‌లో 450/479 సాదించింది, మానుకొండ రజిత పదిలో 515/600 కాగా ఇంటర్‌లో 455/470 మార్కులు సాదించింది. తమ పాఠశాలలో లక్షరాభ్యాసం నుండి పదవతరగతి వరకు క్రమశిక్షణతో చదువునుకుని ఇంటర్ మీడియట్‌లో వివిధ కళాశాలల్లో చదువుతూ ఉత్తమ ఉత్తమ ఫలితాలు సాదించి తమ పాఠశాల కీర్తిని నిలబెట్టిన విద్యార్ధినులుకు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి, కరస్పాండెంట్ ముపాళ్ళ వెంకటేశ్వర్లు(మిన్నెకల్లు ఎస్సై), పాఠశాల నిర్వహణ భాద్యులు దుగ్గెంపూడి పవన్‌కుమార్‌లతో పాటు బోధనా సిబ్బంది అభినందించారు.

## ఘనంగా ఈర్ల గంగమ్మ తిరునాళ్ల మహోత్సవం

**బల్లికురవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



స్థానిక ఈర్లకొండ వద్ద వేంచేసి యున్న ఈర్ల గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా అమ్మవారిని వెండి తొడుగు, బంగారు ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. బాపట్ల ఉమ్మడి గుంటూరు, పల్నాడు, జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ సీనియర్ నాయకులు మల్లీనీడి గోవిందరావు, తెలుగు యువత అధ్యక్షుడు దూళిపాళ్ల హనుమంతరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ జస్ట్ వెంకట నారాయణబాబు, సీనియర్ నాయకులు దేవినేని శివయ్య తదితరులు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పూజలు నిర్వహించారు. బల్లికురవ నక్కబొక్కలపాడు, మల్లయ్యపాలెం గ్రామాలకు చెందిన ప్రజలు ఐదు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి తెల్లవారుజాము వరకు అన్నసంతర్పణ కొనసాగింది. గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. సంతమాగులూరు సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో బల్లికురవ ఎస్సై నాగరాజు, భారీగా తరలివచ్చిన పోలీసులు భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రభల మీద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, కోలాట ప్రదర్శనలు బృందావన భజనలు, యాదవ రాజుల ఆచార వ్యవహారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల

**బల్లికురవ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ విభాగంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభను చాటారు. సీనియర్ విభాగంలో ఆర్.సరిత 912 మార్కులు(ఎంపీసీ) కరుణ 825 మార్కులు(బైపీసీ), క్రాంతి పాల్ సీఈసీ 849 మార్కులు సాధించారు. మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 35 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో ఎస్‌కే మోనాల్ 430, ఎం.కుమారి 401 మార్కులు సాధించగా 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణత సాధించి 73 శాతం పర్సంటేజీని సాధించింది అదే విధంగా స్థానిక కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 74 శాతం సాధించగా 446 మార్కులు సాధించి యమున కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా రెండో సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించి 8049 మార్కులతో జి.మహేశ్వరి కళాశాలలో ప్రధమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వీరిని తహశీల్దార్ రవినాయక్ ఎంపీడీఓ కుసుమకుమారి, విద్యాశాఖ అధికారులు వస్త్రం నాయక్, రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ సుధాకరరావు, ప్రత్యేక అధికారి సరళ కుమారి అభినందించారు.

## గోవులపై వైసీపీ విష రాజకీయమా..

**- విష ప్రచారంపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలి**

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి**

**మార్టూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో గోవులపై వైసీపీ విష రాజకీయానికి తెరలేపి రాక్షస ఆనందం పొందుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రకు వైసీపీ నేతలు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. టీడీపీ గోవులు మరణించాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం పై ఎమ్మెల్యే ఏలూరి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీడీపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదో నల్లరాయి దాని మీకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామి పై అనేక విమర్శలు చేసిన కరుణాకర్‌రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అలజడి సృష్టించేందుకు ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీడీపీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం అని అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం అన్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతి రోజు పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియో ట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఇది సరికాదన్నారు. నేనే నాస్తికుడినని స్వయంగా కరుణాకర్‌రెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామిమిదేముంది.. ఒక నల్లరాయి.. దానిని పెకిలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కరుణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా పని చేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**మార్టూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



నేడు ప్రకటించిన సీనియర్, జూనియర్ ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో మార్టూరుకు చెందిన రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ విభాగంలో 1000 మార్కులకు గాను ఓబులశెట్టి దిలీప్ 989, పి.లక్ష్మి శరణ్య 976, పి.దేవిశ్రీ 973, , సీఈసీ విభాగంలో బద్దిటి అనూహ్య 964, డి.రామలక్ష్మి 923, బైపీసీలో బి.సౌమ్యశ్రీ 940, షేక్ సమీరా 938, కే.శ్రీలక్ష్మి 925, జూనియర్ ఇంటర్ విభాగంలో 470 మార్కులకు గాను ఎం.సాయి భవ్యశ్రీ 464, జి.చందన 460, పి.హాశ్వేషీ 458, ఎన్.అఖిల్ 457, ఎం.రోషిణి 454, జూనియర్ సీఈసీ విభాగంలో షేక్ నబి 458/500, కే.మీర 428, బి.సిరివెన్నల 426, బైపీసీలో 440 మార్కులకు గాను బి.బ్యూలా 414, జి.నాగచైతన్య 407, జె.ప్రిన్సి 403 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల డైరక్టర్ వీరగ్రంధం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రావి అంకమ్మ చౌదరి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచిన శ్రీప్రతిభ విద్యార్థులు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో శ్రీప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో 990 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించి స్టేట్ 3వ స్థానం, 989 మార్కులు ఇకరు, 988 మార్కులు ఇద్దరు, 987 మార్కులు నలుగురు, 986 మార్కులు ముగ్గురు, 985 మాఉ్కలు ఇద్దరు, 984 మార్కులు ఇద్దరు, 983 మార్కులు ఐదుగురు, 982 మార్కులు ఆరుగురు, 980కి ఫైగా 38 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా జూనియర్ ఎంపీసీ విభాగంలో 462 మార్కులకు ఫైగా 23మంది బైపీసీ విభాగంలో 429 మార్కులకు ఫైగా ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ పరీక్షకు హాజరైన విద్యార్థులు 82 శాతం, సీనియర్ ఇంటర్ విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణులయ్యారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సీఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

## శామంతపూడిలో శ్రీనాగరపమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని శామంతపూడి గ్రామంలో శ్రీనాగరపమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్యాక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## లహరి ప్రాజెక్టు రియల్ ఎస్టేట్ ఆఫీసు ప్రారంభం

**- ముఖ్య అతిథిగా దద్దాల నారాయణయాదవ్**

**కనిగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



ఒంగోలు పట్టణంలో లహరి కృప ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ప్రారంభించిన ఈ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలని, ప్రాజెక్టు పెద్ద విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకులు సాన రమణారెడ్డి, సీసీకేఆర్ లక్ష్మణ్ కుమార్‌రెడ్డి, లహరి కృప ప్రాజెక్ట్స్ ఛైర్ పర్సన్ భాస్కర్, మేనేజింగ్ డైరెక్టర్లు కేశవరెడ్డి, రవీంద్రరెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గా మహేష్, బాకా శివారెడ్డి, బాకా రమేష్‌రెడ్డి, కావేటి రవికుమార్, వేణుగోపాల్, కుందా శ్రీనివాస్ రెడ్డి, మఖాని జయప్రకాష్, మేడగం కృష్ణారెడ్డి, షేక్ కాలేషావలి, రమణారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు నాగమణి, మాజీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దాసరి కరుణాకర్, టయోటా షోరూం మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ బాలికల కళాశాల విద్యార్థినుల అఖండ విజయం

**కనిగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని మాగుంట సుబ్బారామిరెడ్డి(ఎమ్మెస్సార్) బాలికల ఇంటర్ కళాశాల 2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో అపూర్వ విజయాన్ని సాధించింది. ఈ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి విజయ కిరీటాన్ని అందుకోనున్నారు. ఎంపీసీ సీనియర్ ఇంటర్ ఇంగ్లీష్ మీడియంలో అంపాబత్తుని తేజస్విని 1000 మార్కులలో 987 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. కళాశాలలో 37 మంది విద్యార్థినులు 900పైగా మార్కులు సాధించటం గమనార్హం. జూనియర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో మందాది వెంకట రీతిక 470 లో 464 మార్కులతో రాష్ట్ర నాలుగో ర్యాంకును అందుకోగా బైపీసీ విభాగంలో కుర్ర గురువర్ధన 440కు గాను 430 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాల్గో ర్యాంకు సాధించింది. అలాగే బైపీసీ కోర్సులో 44 మంది విద్యార్థినులు 400పైగా మార్కులతో ఆకట్టుకున్నారు. ఈ అద్భుత విజయాలను పురస్కరించుకుని ఎమ్మెస్సార్ ట్రస్టు ఛైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డి సలహాదారులు డి.కృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి, విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినుల విజయంలో కీలక పాత్ర పోషించిన అధ్యాపకులు, బోధన సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పరీక్షలలో ఫెయిలవడం జీవితాంతం కాదు

**- ఐడియల్ కంప్యూటర్స్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్**

**కనిగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో స్థానిక ఐడియల్ కంప్యూటర్స్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. పరీక్షలలో ఫెలవడం జీవితంలో ఓ చిన్న అడ్డంకి మాత్రమేనని ఇది వారి భవిష్యత్తును నిర్ణయించదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఫెయిల్ అయినందుకు కాని, తక్కువ మార్కులు వచ్చినందుకు గాని నెగిటివ్ ఆలోచనలు చేయవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఫెయిల్ అయితే జీవితంలో నిరాశ చెందాల్సిన అవసరం లేదని, కృషి చేసి మళ్లీ విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఈ సమయంలో పిల్లలకు ధైర్యం చెప్పి, మానసికంగా అండగా నిలవాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం వంటి వృత్తిపర కోర్సుల ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మరిన్ని అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, మార్కులు కేవలం ఓ మెట్టు మాత్రమేనని ఆయన సూచన చేశారు.

## కనిగిరి వాసవి సత్రంలో అన్నదానం నిర్వహించిన పందిటి హరీష్

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



కనిగిరిలోని వాసవి వృద్ధాశ్రమంలో జిల్లా వాణిజ్య విభాగం నాయకులు, పామూరు పట్టణ ఫోర్‌మెన్ కమిటీ మెంబరు పందిటి హరీష్ శనివారం నాడు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన తండ్రి పందిటి శివరామయ్య కృష్ణయ్య 12వ వర్థంతిని పురస్కరించుకుని నిరుపేదలైన వారికి తనవంతు సాయం చేయాలన్న ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అదేవిధంగా పుట్టిన రోజులు, శుభ కార్యాలను అనాధలకు, ఆపదలో ఉన్న చిన్నారులకు ఎంతో కొంత తన వంతు విధిగా సహాయ సహకారాలు అందిస్తానని పందిటి హరీష్ తెలిపారు.

## పిచ్చాల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దద్దాల

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



పామూరు మండలం కంబాలదిన్నె పంచాయతీకి చెందిన పిచ్చాల తిరుపతిరెడ్డి- శారదల కుమారుడు పిచ్చాల చైతన్యరెడ్డి, రుచితల వివాహ వేడుకలో కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, పువ్వాడి రాంబాబు, షేక్ చాంద్ భాషా, షేక్ నాయబ్ రసూల్, శ్రీరామ్ శ్రీనివాసులు, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ, గోడి నారాయణరెడ్డి, మార్తల వెంకటేశ్వరరెడ్డి, కాలేషా, పిచ్చాల తిరుపతిరెడ్డి, నక్కా మాల్యాద్రిరెడ్డి, పిచ్చాల రమణారెడ్డి, పిచ్చాల హజరత్, అంబటి మోహన్‌రెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, నీలం శ్రీరాములు, పోలుబోయిన నరసింహులు, ఇరగల మస్తాన్‌రెడ్డి, ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మోటు తదితరులు పాల్గొన్నారు.

## యారవను సన్మానించిన ఓగూరి బ్రదర్స్

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



కనిగిరి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యారవ శ్రీనివాసులును పామూరు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఓగూరి నరసింహారావు, రాష్ట్ర బెస్త సంఘం ఉపాధ్యక్షులు ఓగూరి ఏడు కొండలు, బెస్త సంఘం నాయకులు రామన బోయిన నరసింహం, కంభాల రోశయ్య, నర సింగు భానుకిరణ్, చింతగుంట్ల వాసు, ఓగూరి రామకృష్ణ, తదితరులు శనివారం యారవ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలు వేసి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమర్థులకు పట్టం కట్టారని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని అభినందించారు. పేదలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని యారవ తెలిపారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సకాలంలో అందిస్తూ తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించే విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని యువ పారిశ్రామిక వేత్త, నియోజకవర్గ టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు కోరారు. ఒగ్గంపల్లి సెక్టార్ నందు పౌష్టికాహార పక్షోత్సవాలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించారు. సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, వి.కావేరి రసూల్, తుఫాన్ తదితరులు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న బాలింతలను, చిన్నారులను గుర్తించి వారికి ప్రత్యేక ఆహారాన్ని అందించాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు ఎగ్ ఫ్రైడ్ రైస్, ప్రతినిత్యం చిక్కిలు, పాలు, మునగ ఆకుతో తయారు చేసిన ఆకు కూరలు అందించి వారిలో ఎటువంటి పోషకాహార లోపం లేకుండా చూడాలని కోరారు. బంగారు బాల్యాన్ని తీర్చిదిద్దాలని యారవ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు, బాలింతలు హాజరయ్యారు.

## యారవను కలిసిన జనవిజ్ఞాన వేదిక సభ్యులు

**పామూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త**



కనిగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన యారవ శ్రీనివాసులును ప్రకాశం జిల్లా జనవిజ్ఞాన వేదిక సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు యారవ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు.

